# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు




మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ లో చేరిన నర్సింహారెడ్డి

మాచారెడ్డి, నవంబర్ 16 : మండలంలోని అక్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీముత్యాల లక్ష్మీనర్సింహారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్, వ్యాపారవేత్త ముత్యాల నర్సింహారెడ్డి గురువారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు మరి కొంత మంది బిల్డర్లు చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు, బెంజారం నవీన్‌రెడ్డి, పొన్నాల రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రభుత్వ విప్ సమక్షంలో..**

కామారెడ్డి/భిక్కనూరు, నవంబర్ 16 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విప్ నివాసంలో గురువారం పట్టణంలోని 16వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 50 మంది పార్టీలో చేరారని అన్నారు.

ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సమక్షంలో భిక్కనూరు సర్పంచ్ తునికి వేణు ఆధ్వర్యంలో భిక్కనూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షుడు పర్వేజ్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నల్లవెల్లి అశోక్, రమేశ్‌గుప్తా, భూమేశ్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ సమక్షంలో..**

కామారెడ్డిలో చౌదరి పరివార్ (రాజస్థాన్, గుజరాత్ నుంచి వచ్చి స్థిరపడిన సుమారు 350 కుటుంబాలు) మిశ్రి లాల్, మోహన్ లాల్, అమచంద్, మహావీర్ రమేశ్, దినేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముప్పారపు ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, అశోక్, శైలేశ్ తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్



బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ సమక్షంలో పార్టీలో చేరుతున్న రాజస్థాన్ కుటుంబీకులు

**FORMAT - C1**

(For candidate to publish in News Papers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES.**

(As per the Judgement dated 25th, September 2018 of Hon'ble Supreme Court in W.P.(Civil) No. 536 of 2011 (public interest foundation and Ors.Vs. Union of India & Anr.)

NAME & ADDRESS OF THE CANDIDATE: **SRI.HANMANT SHINDE S/o MADAPPA R/o. H.No.2-4, Dongaon Village, Jukkal Mandal Dist.Kamareddy 503305**

NAME OF POLITICAL PARTY :**Bharat Rashtra Samithi (BRS)**

NAME OF THE ELECTION :**General Elections to Telangana State Legislative Assembly-2023**

NAME OF THE CONSTITUENCY : **13- Jukkal Assembly constituency**

I **HANMANT SHINDE** (Name of candidate ) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | Judicial First Class Magistrate at Dharmabad | RCC.No.45/2023 in OMCA No. 27/2013 in FIR No. 67/2010 at PS Dharmabad | Pending | 353,324,332,336,337,323 504, 506,109, 34 IPC Allegations of assaults to deter a public servant, causing hurt, voluntarily hurt, endangering life hurt to any person rashly voluntary, hurt, intentional insult and criminal intimidation |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of court & date(s) of Orders (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1. | Special Sessions Judge for trail of criminal cases related to elected MPs, MLAs of state of TS Dt. 07-04-2021 | Convicted U/s 255(2) of Cr.P.C. for offence U/s 145(b) and 147 of the Railways Act. | Imposed fine an amount Rs. 600/- |

# పోలింగ్ బృందాల పాత్ర కీలకం

**కలెక్టర్ జితేశ్ వీ పాటిల్**



మాస్టర్ ట్రైనీలతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, నవంబర్ 16 : పోలింగ్ ప్రక్రియ సజా వుగా నిర్వహించడంలో పోలింగ్ బృందాల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. మాస్టర్ ట్రైనీలతో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లా డుతూ.. ఈ నెల 21, 22వ తేదీల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఆయా నియోజక వర్గ స్థాయిలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ల నిర్వహణ, మాక్ పోలింగ్, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధానాలపై రెండో విడుత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. వారికి స్పష్టమైన అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల జాబితా ఉన్న నాలుగు రకాల గోడ పత్రికలు ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి డేటా క్లియర్ చేయాలని చెప్పారు. ఈ నెల 23, 24వ తేదీల్లో అభ్యర్థులు, గుర్తులను బ్యాలెట్ యూనిట్లలో కమిషనింగ్ చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ కంట్రోల్ రూంను సందర్శించి సీ-విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆరా తీసి ఎపిక్ కార్డులు, ఓటరు జాబితా ఉల్లంఘనలకు సంబంధించి వస్తున్న వివిధ రకాల ఫిర్యాదులపై అంశం వారీగా విడిగా నమోదు చేయాలని సూచించారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు నియోజకవర్గాల్లో తిరుగుతూ తనిఖీ చేస్తున్న దృశ్యాలను వీక్షించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రఘునందన్, సతీశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులదే




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 16 : ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని ఎన్నికల నోడల్ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటర్ సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులతో ఫొటో దిగి అవగాహన కల్పించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా తీసుకొని తమ ఇంటి వద్ద ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరు నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ కళాశాలలో ఏర్పాటు చేసిన సెల్ఫీ సాయింట్ వద్ద సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి రామస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 19న జిల్లా స్థాయి సెలక్షన్స్

కామారెడ్డి, నవంబర్ 16 : కామారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో ఉదయం 8 గంటలకు జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్ మోహన్, ప్రధాన కార్యదర్శి నరేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సెలక్షన్స్ కోసం 30 సంవత్సరాలు పైబడిన వారు వయస్సు ధ్రువీకరణ పత్రాలు, తదితర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని తెలిపారు.